కూడా పోసాగింది. ప్రాజెక్టులు కట్టక, భూములు పండక ఊర్లకు ఊర్లు వలసబాట పట్టినయి. వలస బతుకు వెతల్ని మిత్ర రాసిన ''పల్లే పల్లెన పల్లేర్లు మొలిసే / పాల మూరులోన మన తెలంగాణలోన / పాతగోడలు పందిరి గుంజలు సిన్నబోయినాయి / ఇండ్లు దుమ్ము రేగినాయి'' అంటూ మొత్తం తెలంగాణ వలస దుఃఖాన్ని వలపోసిన తీరు ఎంత చెప్పినా తక్కువే. వలస దుఃఖాన్నే కాదు కొట్లాడి ఆ వెతల నుంచి విముక్తిని వెతుక్కున్నడు కోదారి శ్రీనివాస్. కేసీఆర్ ప్రసంగాల్లో 'మన బతుకు అయితే బొగ్గుబాయి.. లేకుంటే బొంబాయి' ఆవేదనతోని చెబుతుండే. కోదారి శ్రీనివాస్ రాసిన పాటల్లో కేసీఆర్ ప్రసంగాల్లోని పలుకుబడులు వినిపిస్తయి. ''ఉండు పైలంగుండు అమ్మ మాయమ్మా / ఇల్లు పైలం జూడు తల్లి మాయమ్మ/ బతుకు దెరువు లేక అమ్మ మాయమ్మా/ బొంబాయి బోతున్న తల్లి మాయమ్మా''లో కొట్లాడి తెలంగాణ తెచ్చుకుంటమని పాట ముగించిండు. ఈ పాట తెలంగాణ ధూంధాం వేదికల మీద ఓ దృశ్యకావ్యం!



**పారేటి నీల్లల్ల పానాదులల్ల**
**పూసేటి పూవుల పూనాసలల్లా**
**కొంగు సాపిన నేల నా తెలంగాణ...**
**పాలుతాపిన తల్లి నా తెలంగాణ ..**

**పాట:** నాగేటి సాల్లల్ల నా తెలంగాణ
**రచన:** నందిని సిధారెడ్డి

### గజ్జెకట్టి ఆడుతుంటే..

విప్లవ పార్టీలపై నిర్బంధం పెరిగింది. ఉద్యమం మైదాన గ్రామాలను విడిచిపెట్టింది. ఆ రాజకీయ చైతన్యంతో ఉన్న కవులు, గాయకులు దగాపడ్డ తెలంగాణకు గుండెనిచ్చింన్రు. తెలంగాణ దుఃఖాన్ని గొంతెత్తిపాడింన్రు. ''దగాపడ్డ నా తెలంగాణము గుండెచప్పుడినుడో'' అంటూ గద్దర్ పాటతో తెలంగాణ బిడ్డలు చిన్నగ గొంతెత్తింన్రు. ''అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా'' అంటూ తెలంగాణ పాటందుకున్నడు. ''పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమై'' సాగిపోయిండు. ''తాగబోతే నీళ్లు లేవు తుమ్మెదాలో / తడిగొంతులారిపాయె తుమ్మెదాలో'' అంటూ బెల్లి లలిత పాడిన పాట నాటి సీమాంధ్ర ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. మరోసారి ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నాలు మొదలుపెట్టిన వలసాంధ్ర ప్రభుత్వం కుట్రలకు పాల్పడింది. పాట మీద తుపాకులు ఎక్కుపెట్టింది. తూటాలు పేల్చింది. పాటను ఖండ ఖండాలు చేసింది. అయినా ప్రజాకవులు మొక్కవోని ధైర్యంతో నిలబడ్డరు. పాటై ఉవ్వెత్తున ఎగిసిపడ్డరు. త్యాగాల తెలంగాణను భుజానికెత్తుకుంన్రు. 'ప్రజాస్వామిక తెలంగాణ కోసం ప్రాణాలైనా అర్పిద్దాం' అని కవిగాయకులు యుద్ధానికి సిద్ధమై కదం తొక్కింన్రు. విప్లవోద్యమం నుంచి తెలంగాణ అస్తిత్వ ఉద్యమంలోకి పాటై ప్రవహించిన జయరాజు ''బతుకమ్మను బతుకలేనమ్మను / తెలంగాణమ్మను బువ్వ లేనమ్మను'' అంటూ తెలంగాణ దుఃఖాన్ని అక్షరీకరించిన తీరు నాటి దుస్థితికి అద్దం పట్టింది. ''నెత్తురువారందెన్నడో నా తెలంగాణ పల్లెలో/ నేలకు రాలందెన్నడో నా తెలంగాణ పల్లెలో'' అంటూ సమైక్యవాద కుట్రల్ని తేల్చి పారేసిండు. తెలంగాణ సంపదను సర్వం దోచుకపోయినంక ''ఇంకేమి మిగిలిందిరా? / తెలంగాణ.. జిల్లేడు మొలిసిందిరా!'' అంటూ దోపిడీ తీవ్రతను, కరువుగోసకు ముడిపెట్టి చెప్పిండు. విప్లవోద్యమ గీతాలకు ప్రాణమైన యోచన తెలంగాణ ఉద్యమంలో ''రాలేదు స్వాతంత్ర్యము / తెలంగాణది అర్ధ స్వాతంత్ర్యము'' అంటూ ఉద్యమ పదాలను పదునెక్కిస్తడు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ గురించి రాసిన పాట యోచనకు ఎంతో పేరు తెచ్చింది. ఇంకా దరువు అంజన్న, బుర్ర సతీష్, మానుకోట ప్రసాద్, జలజ తదితర రచయితలు, గాయకులు ఇంకా ఎందరో... తెలంగాణ ఉద్యమంలో శక్తివం

**అలుగు దుంకిన పాట**

**ప్రత్యేక రాష్ట్ర సాధనే** లక్ష్యంగా ప్రత్యక్ష ఉద్యమంలోకి వచ్చిన కవి అంబటి వెంకన్న. ''తెలంగాణ ఆటపాట పల్లెలు దరువేసెనంట'', ''గణ గణ గణ తెలంగాణ గర్జనలే జేద్దాము'', ''రావాలె రావాలె ఓయమ్మా / తెలంగాణమ్మా నువ్వు కావాలె కావాలె మాయమ్మా'', ''వందనాలు వందనాలు వందనాలమ్మో'' అంటూ తెలంగాణ కోసం గొంతెత్తి గానం చేసిండు. పదాల అగ్గిరవ్వలతో ఉద్యమాన్ని ఉరకలెత్తించిండు. ''బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో/ బంగారి గౌరమ్మ ఉయ్యాల/ ఉయ్యాల ఉయ్యాల ఉయ్యాలో/ ఉయ్యాల ఊగంగ ఇయ్యాల'' అనే బతుకమ్మ పాట ''కన్నెపిల్లలారా వలలో/ సన్నజాజులారా వలలో/ పదంబాడ రారే వలలో/ పాట నేర్చుకోరే వలలో..'' అంటూ తీగ రాగంతో సాగిపోయే సుదీర్ఘమైన ''ఐదొద్దుల ఆనపాట''లు తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రతి టీవీ చానెల్‌లో ఆయన పాటలు మార్మోగినయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన రాజకీయ పార్టీ టీఆర్ఎస్‌కు పాతికేళ్ల ఉత్సవాల సందర్భంగా ఉద్యమానికి ఊతమిచ్చి పాటను, పాటకు దారి చూపిన కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటూ ఆనాటి పదాల ముచ్చట్లు తెలంగాణతో ఇప్పుడిట్ల పంచుకున్నడు.

